VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

703025

నంపుటి 19 నంచిక 95] విజయవాడ 24—6—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

100% టెరికాట్ సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

ఉపప్రధాని హైద్రాబాద్ వచ్చే ప్రయత్నం విరమణ

న్యూఢిల్లీ, జూన్ 23

తెలంగాణా నాయకులు తనను హైద్రాబాద్ రమ్మని కోరితే రావడానికి అభ్యంతరం లేదని, కాని, డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ అదనంగా చెప్పేదేమీ లేదని ఫోన్‌లో చెప్పడంతో హైద్రాబాద్ వచ్చే ప్రయత్నాన్ని తాను విరమించుకున్నానని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయి నేడిక్కడ పేర్కొన్నారు.

తొలివార్తలు

ఈరోజు ఉదయం జరిగిన సమావేశంలో తానుచేసిన కొన్ని సూచనలను తెలంగాణా నాయకులు అంగీకరిస్తే తెలంగాణా సమస్యా పరిష్కారానికి చేసే ప్రయత్నంలో భాగంగా తాను యీనెల 25 న హైదరాబాదు రానున్నానని మురార్జీ దేశాయ్ నేడు తెలియజేశారు.

ముందుగా రాష్ట్రపతి పాలన విధిస్తే దేశాయ్‌తో అర్థవంతమైన చర్చలు కొనసాగించడానికి సుకమమైన వాతావరణం ఏర్పడగలదని తెలంగాణా నాయకులు డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు తెలిపారు.

ఈ రోజు ఉదయం దేశాయ్ నివాస గృహంలో తెలంగాణా నాయకులు, మురార్జీ దేశాయ్‌మధ్య జరిగిన సమావేశానికి నిజలింగప్ప గూడా హాజరయ్యారు.

సమావేశానంతరం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనిజలింగప్ప పత్రికలవారితో మాట్లాడుతూ అవసరమైతే దేశాయ్ హైదరాబాద్ వెడతారని చెప్పారు.

హైదరాబాద్ రావడం తెలంగాణా నాయకులపై ఆధారపడి వుందని అన్నారు.

తెలంగాణా నాయకులు యీరోజు మధ్యాహ్నం తిరిగి దేశాయ్‌ని కలుసుకుంటారు.

నిజలింగప్ప ఈ రోజు బెంగుళూరు పోతున్న దృష్ట్యా వర్చలు ఫలితాలైనా భవిష్యత్తు కార్యక్రమంపైనా మురార్జీ దేశాయ్ ఆయనతో పోనులో మాట్లాడతారు.

తెలంగాణా నాయకుల యథాతథ వైఖరి

సమావేశానంతరం తెలంగాణా నాయకుడు శ్రీ యం. చెన్నారెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ యిలా అన్నారు.

"మావైఖరి యథాతథంగానే వుంది. మమ్మల్ని మరింత దూరం కేంద్ర నాయకులు అర్థం చేసుకొన్నారు. కొంత సరళింపు దోరణి వ్యక్తం అయింది. అయితే వర్చలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైందని కేంద్రం ఇంకా భావించడం లేదని అన్నారు.

యు. యన్. ఐ. కథనం

ఉపప్రధాని మురార్జీదేశాయ్ తెలంగాణా నాయకులమధ్య రెండు గంటలపాటు యీ రోజు జరిగిన చర్చలు ప్రతిష్టంభనతో సమాప్తమయినట్లు యు. యన్. ఐ. విలేకరి ప్రాస్తున్నారు.

శ్రీ మురార్జీదేశాయ్ హైదరాబాద్ వెళ్ళి పరిస్థితి అధ్యయనం చేసాకనే న్యూఢిల్లీలో ప్రారంభిస్తే అయిన చర్చలు కొనసాగించాలని నేను సమావేశంలో నిజలింగప్ప సూచించినట్లు తెలుస్తున్నది.

దేశాయ్ పర్యటనకు ముందు ఆందోళన విరమించాలని సూచించారు.

ముందుగా రాష్ట్రపతిపాలన విధింపనిదే, అర్థవంతమైన చర్చలు జరిపేందుకు సుకమమైన వాతావరణం ఏర్పడదని తెలంగాణా నాయకులు సమాధానం చెబుతున్నట్లు భావించబడుతున్నది.

ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయకపోతే తాము ఆందోళనను ఉధృతంగా కొనసాగిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది.

విదేశీ పర్యటనకు వెళ్లిన ప్రధాని తిరిగి వచ్చేంతవరకు, లేదా బెంగుళూరులో ఎ.ఐ.సి.సి. జరిగే వరకూ రాష్ట్రపతి పాలన విధించే సమస్యపై నిర్ణయం చేసే అవకాశాలు పెద్దగా లేనట్లు భావించబడుతున్నది.

శ్రీ మురార్జీదేశాయ్ హైద్రాబాదు వెళతారా? అన్న ప్రశ్నకు నిజలింగప్ప సమాధానం చెబుతూ యిలా అన్నారు.

"ఎలాంటినిర్ణయంచేసేదీ లేదు. తెలంగాణా నాయకులు చెప్పే దానిమీద ఆధారపడి వుంటుంది. ఆయన పోవలసివస్తే బుధవారం వెళతారు.

శ్రీ మురార్జీదేశాయి పత్రికలవారితో మాట్లాడుతూ నిజలింగప్ప చెప్పినదానికంటే అదనంగా చెప్పాల్సిందేమీ లేదని అన్నారు.

కేంద్రం నుండి అధికారవర్గ సభ్యులెవ్వరూ హైద్రాబాద్ రాలేదని అంతకు ముందు చెప్పినవారు దేశాయ్ హైద్రాబాద్ యాత్ర వల్ల యేమైనా మెనకాడుతున్నారన్న ప్రశ్నకు చెన్నారెడ్డి సమాధానం చెబుతూ యిలా అన్నారు :

"అది చాలా కాలం క్రితం సంగతి. రాష్ట్రప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తేనే చర్చలకు సుకమమైన వాతావరణం ఏర్పడుతుందన్నది గత అనుభవాలనుబట్టి మాకున్న అనుమానం దృష్ట్యా తెరవ విషయం. హోంమంత్రి చవాన్ హైద్రాబాద్ వెళ్లారు, సవివరమైన అంచనా వేశారు."

సమాచారం సేకరించడానికి కేంద్రానికి అనేక సంస్థలున్నాయి."

చెన్నారెడ్డి షరతు

రాష్ట్రపతిపాలన విధించడానికి కేంద్రం అంగీకరిస్తేనే ఆందోళన విరమించవలసిందిగా తాను ప్రకటించగలనని చెన్నారెడ్డి పి. టి. ఐ. కి యిచ్చిన యింటర్వ్యూలో చెప్పారు.

రాష్ట్రపతి పాలన విధిస్తే యితరచోట తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధింపును అధికస్థానవర్గం అంగీకరించదని ఢిల్లీలో తెలిసిందని మరో తెలంగాణా నాయకుడన్నారు.

ఆందోళన విరమణ చేస్తామని ఇచ్చిన

మిగతా 2 వ పేజీలో

శ్రీమతి అడుదల కమలాదేవి నాయకత్వాన హైదరాబాద్‌లో సత్యాగ్రహం చేసిన దళం

తెలంగాణా జిల్లాల్లో 25 వేల మంది మూకుమ్మడి సత్యాగ్రహం

హైద్రాబాద్, జూన్ 23

ప్రత్యేక తెలంగాణను డిమాండ్‌చేస్తూ తెలంగాణా జిల్లాలలో 25 వేలమందికి పైగా తెలంగాణా ప్రజాసమితి కార్యకర్తలు నేడు మూకుమ్మడి సత్యాగ్రహం జరిపారని తెలంగాణా ప్రజాసమితి ప్రతినిధి నేడొకరు తెలియజేశారు.

మూకుమ్మడిగా సత్యాగ్రహం చేస్తున్న వారినెవరిని పోలీసులు అరెస్టు చేయలేదని పూర్తిగా వదిలివేస్తున్నారని ఆ ప్రతినిధి చెప్పారు.

సత్యాగ్రహ ఉద్యమాన్ని ఉధృతం చేయవలసిందిగా తెలంగాణా ప్రజాసమితి ఇచ్చిన పిలుపు ననుసరించి నేడు జంటనగరాలలో మహిళలతో సహా అనేకవేలమంది తెలంగాణా ప్రజాసమితి కార్యకర్తలుమూకుమ్మడి సత్యాగ్రహం జరిపారు.

సత్యాగ్రహులు రోడ్లపై బైఠాయింపు చేసి వాహనాల రాకపోకలకు అటంకం కలిగించడంతో నగరంలో నేడు అనేకచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలిగింది.

ప్రత్యేక తెలంగాణారాష్ట్రం ఏర్పర్చాలని, రాష్ట్రపతిపాలన విధించాలని నినాదాలిస్తూ, ప్లే కార్డులతో సత్యాగ్రహులు అనేక జననమర్థమైన కూడళ్ళలో నృత్యం చేశారు.

చార్మినార్, చార్‌మహల్ వంతెన, సుల్తాన్‌బజార్, అబిడ్స్‌కూడా వారి నృత్య ప్రదేశాలలోని ఛాగాలే. అరెస్టయిన వారిలో కొంతమంది పాత్రికేయులు కూడా వున్నారు.

నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తూ సత్యాగ్రహులు ప్రదర్శన జరుపుతున్న పక్కనేవున్న పోలీసులు తమకేమీ పట్టనట్లు, అంటీ అంటనట్లుగా వ్యవహరించారు.

కొన్ని ప్రదేశాలలో నినాదాలు చేస్తున్న సత్యాగ్రహులు ఆర్. టి. సి. బస్సులలో కూర్చుని కాలనీలలో తిరిగారు. బస్సు డ్రైవర్లను బెదిరించి వీడు బస్సులలో కూర్చుని వారి ఇష్టంవచ్చినచోట్లకు తిప్పుతున్నారు.

కొన్నిచోట్ల సరైన రవాణాసౌకర్యాలు లేక సత్యాగ్రహాన్ని కంట్రోల్ రూమ్‌కు తీసుకువెళ్ళడానికి పోలీసులు తిరస్కరించగా కొంతమంది సత్యాగ్రహులు తమంతతామే కంట్రోల్ రూమ్‌కు వెళ్ళి అరెస్టయ్యారు.

సనత్‌నగర్‌లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్దనున్న పోలీసు స్టేషన్‌ముందు సత్యాగ్రహులు బైఠాయింపు చేశారు.

బాల్య నేరస్థుల కోర్టులలో సహా ఎలిమిడి కోర్టులలో పని నిల్చిపోయిందని చీఫ్ సిటీ మేజిస్ట్రేట్ శ్రీ కె. రామేశ్వరరావు పత్రికా విలేకర్లకు తెలియచేశారు.

వందలాది సత్యాగ్రహులు అరెస్టు చేయటం పోలీసులకు కష్టసాధ్యమయింది.

నిషేధాజ్ఞలువున్నా జంటనగరాలోని అనేక కేంద్రాలనుంచి వాలంటీర్లు ప్రదర్శనలు జరుపుతూంటూ సత్యాగ్రహం జరిగే కేంద్రాల వద్దకు వచ్చారు.

అనేక మంది మహిళలతో సహా 8 వేల మంది వాలంటీర్లు ఈ రోజు సత్యాగ్రహంలో పాల్గొన్నట్లు ప్రజాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ మదన్ మోహన్ ప్రకటించారు.

జిల్లాకోకూడా పెద్దమొత్తున సత్యాగ్రహం జరిగినట్లు వార్తలుఅందాయని అన్నారు.

1152 మంది అరెస్టు

మొత్తం వందకొంటువందలయాభై మందిని అరెస్టు చేసినట్లు పోలీస్ అధికారులు చెప్పారు.

మొత్తం 16 కేంద్రాల్లో ఈ రోజు సత్యాగ్రహాలు జరిగాయి. అబిడ్ సెంటర్‌లో సత్యాగ్రహాలన్ని చూడటానికి వేలాదిమంది వచ్చే సరికి దుకాణదార్లు షాపులు మూసివేశారు. అయితే సత్యాగ్రహం ప్రశాంతంగా జరిగింది.

తెలంగాణా జిల్లాలన్నింటికలిపి మొత్తం 62 కేంద్రాలలో 10 వేల మంది సత్యాగ్రహంలో పాల్గొన్నట్లు ప్రజాసమితి వర్గాల వారన్నారు.

భారత ప్రధాని టోక్యో చేరిక

టోక్యో, జూన్ 23

జోరున వర్షం కురుస్తూండగా భారతప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జపాన్‌లో పర్యటించడానికి నేడు యిక్కడికివచ్చారు.

విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. యన్ కౌల్‌తో సహా 15 మంది విలేకరులు ఆమె వెంటవచ్చారు. భారత ప్రధాని ఇందిరాగాంధీకి జపాన్ ప్రధాని ఇసాకుసాటో, విదేశాంగ మంత్రి కిచిఇచి టోక్యో విమానాశ్రయంలో ఘనస్వాగతం యిచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి టోక్యోలో గౌరవ పౌరసత్వం లభించింది.

తాను జపానుకు ఆహ్వానిత వ్యక్తిగా రాలేదని ఒక స్నేహితురాలిగా వచ్చానని ప్రధాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ రెండు దేశాల మధ్యనున్న లేదా మరే దేశాలమధ్య వుండకపోవచ్చు. కానీ, ప్రేమకు ఎటువంటి సరిహద్దులు లేవని ప్రధాని తన ప్రకటనలో పేర్కొన్నారు.

అనేక అంతర్జాతీయ సమస్యలపై జపాన్ ప్రధాని సాటోతో చర్చలు కలుపుతానని శ్రీమతి గాంధి తెలియజేశారు.

ప్రధానికి విమానాశ్రయంలో స్వాగతమిచ్చినవారిలో 200 మంది భారతీయ మహిళలున్నారు.

టోక్యో డిప్యూటీ గవర్నర్ కొండో, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి బంగారు తాళం చెవిని బహూకరించారు.

ఇందిరాగాంధీ తన పర్యటన సందర్భంగా జపాన్ వ్యవస్థాపక హీరోహిరోను మహాకాణి నగానోను కలుసుకుంటారు. ప్రధానమంత్రి సాటోతో సంప్రతింపులు జరుపుతారు. టోక్యోలోనిపిల్లల ఆసుపత్రిని సందర్శిస్తారు. వచ్చిన జపాన్‌లోని ఒసాకా పట్టణాన్ని దర్శిస్తారు.

భారతదేశం తన అధీన విమానం ప్రాతిపదికగా, ఆసియాలో ప్రధానపాత్ర నిర్వహించాలని జపాన్‌లోని అన్ని ప్రధాన ఆంగ్లీయ దినపత్రికలు సూచించాయి.

నేటి ఉద్రిక్త పూరిత అంతర్జాతీయ వాతావరణంలో ప్రధానిఇందిరాగాంధీ నాయకత్వం క్రియాధారత దేశం పూర్తిగా అధీన విధానానికి కట్టుబడి అసియా ఖండ అగ్రరాజ్యంగా వ్యవహరించాలని మైనిచి షింబున్ అనే దినపత్రిక నేటి తమదు

[మిగతా 5 వ పేజీలో]

సమ్మె కొనసాగింపుకు ఎన్. జీ. ఓ. యూనియన్ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 22

సమ్మెను కొనసాగించాలని తెలంగాణా ఎన్. జి. ఓ. యూనియన్ కార్యవర్గం నిర్ణయించింది.

'ప్రత్యేక రాష్ట్రమూ లేదు రాష్ట్రపతి పాలనా లేదు'

హైద్రాబాద్‌లో శ్రీ నిజలింగప్ప స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 23

ఆంధ్రప్రదేశ్‌లో తక్షణం రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టే అవకాశంకాని, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుచేసే అవకాశంగాని లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నే డిక్కడ స్పష్టంచేశారు.

రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టడం, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం మినహా తెలంగాణా సమస్యకు సంబంధించిన అన్ని సమస్యలను సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప బెంగుళూరు వెడుతూ హైద్రాబాద్‌లో స్పష్టం చేశారు.

శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణా సమస్యపై తాను ఒక పరిష్కారానికి రాలేకపోయానని పేర్కొంటూ యీ సమస్య కేంద్రానికి క్లిష్టంగా వుంది. వెంటనే రాష్ట్రపతి పాలన విధించడానికిగాని, లేదా ప్రత్యేకతెలంగాణా రాష్ట్రాన్ని అంగీకరించడంగాని కాంగ్రెసు కార్యవర్గానికి సాధ్యం కాలేదన్నారు.

తెలంగాణాపై దీర్ఘకాల చర్చలు

కాంగ్రెస్ అగ్రనాయకులు ప్రత్యేక తెలంగాణా నాయకులతో ప్రస్తుతం న్యూఢిల్లీలో జరుపుతున్న చర్చలు దీర్ఘకాలం జరుగుతాయని తలచబడుతోంది. వచ్చే నెలారంభంలో కేంద్ర నాయకులు ఎ. ఐ. సి. సి. సమావేశం సందర్భంగా బెంగుళూరులో సమావేశమై సమస్యను యీ చర్చలు మరల కొనసాగవచ్చు.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి, డాక్టర్ చెన్నారెడ్డిల ప్రకటనలు పరిశీలించినట్లయితే ఈ విషయం స్పష్టమవుతుంది. డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డితో శ్రీ మురార్జీ సంయుక్త సమావేశం జరిపిన విమర్శల ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనటానికి కొంతకాలం పడుతుంది అని విలేకరులతో చెప్పారు. శ్రీ నిజలింగప్పతో జరిపిన చర్చల తర్వాత, ఈ విషయంలో మరిన్ని చర్చలు జరగాలి. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలనను ప్రవేశపెట్టినట్లయితే తాము అందుకు సంసిద్ధులే నని శ్రీ చెన్నారెడ్డి విలేకరులతో చెప్పారు.

తెలంగాణా ప్రజాసమితి ఆందోళనను ఉధృతం చెయ్యాలన్న నిర్ణయం తీసుకున్న దృష్ట్యా, రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులను

మిగతా 5వ పేజీలో

రైల్వే వంతెన దగ్ధం చెయ్యడానికియత్నం

హైదరాబాదు, జూన్ 23

దక్షిణ మధ్య రైల్వేలోని కాజీపేట, బల్లార్షా సెక్షన్‌లోని హసన్‌పర్తి - ఉప్పల్ స్టేషన్ల మధ్యగల వంతెనను దగ్ధం చేయడానికి తెలంగాణా ఆందోళనకారులని విశ్వసించబడుతున్న కొందరు దుండగులు నిన్న రైల్వే స్లీపర్లకు నిప్పు పెట్టారు.

దీనిని గమనించిన గ్యాంగ్‌మన్ వెంటనే రైల్వే అధికారులకు తెలియచేశాడు. రైల్వే అధికారులు వచ్చి మంటలను ఆర్పివేశారు.

సికింద్రాబాద్ వాంగడీ సెక్షన్‌లో పట్టాలు తొలగింపు. పెరికమ్యూనికేషన్లకు అంతరాయం కలిగించడం కొనసాగుతున్నది. ఇటీవల వారాలలో ఈ మార్గంలో విధ్వంసకర్యలు అనేక పర్యాయాలు జరిగాయి.

దక్షిణ మధ్యరైల్వే సీనియర్ భద్రతా అధికారులు, ప్రభుత్వ పోలీసులు నిన్న ప్రత్యేక రైలులో సవాంగడీ సెక్షన్‌ను సందర్శించారు.

చిత్రం చూసినవారంతా శభాష్! బాగాబాగుంది! అనిమెచ్చుకుంటున్నారు! తప్పకచూడండి!
ప్రసాద్ ఆర్ట్స్ వారి సత్తెకాలపు సత్తెయ్య
దర్శకత్వం యండమూరి వీరేంద్రనాథ్
ఛాయాగ్రహణం కె. బాలచందర్ B.sc
సంగీతం సత్యం
నిర్మాత కె. అతిధిప్రసాద్
NAGARJU

మర్యాదుడా! అమాయకురాలికి అన్యాయం తలపెడితే నాశనంఅయిపోతావు! దేవుడు చెయ్యకపోతే నేనేవచ్చి ఆపని చేస్తా!
యం. టి. ఆర్ కిష్టయ్య
మహాత్మా జిలం తప్పక చూడండి!
LAKSHMI

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ వారి
ఆదర్శ కుటుంబం
నిర్మాత ఎవిమహాలింగం దర్శకత్వం కె. విశ్వనాథ్ సంగీతం కె. చక్రవర్తి
సమిష్టికుటుంబాలు విడిపోటానికి కారణం తోడికోడళ్లు.అంటాము! అదినిజంకాదని నిరూపించిన చిత్రం! ప్రతి ఇల్లాలు చూడవలసిన కుటుంబచిత్రం!
కళ కళయన్

పి.యు.సి. పరీక్షా ఫలితములలో ప్రథమ స్థానము
నవ్యాంధ్ర ట్యుటోరియల్ కాలేజి
నవోదయ నగర్, నరసరావుపేట, ఫోను నెం. 100
పి.యు.సి., VII ఫారము, యస్.యస్.యల్.సి., టెంత్ క్లాసు, 5 వ తరగతినుండి మెట్రిక్ వరకు.
ఈ సంవత్సరం పి.యు.సి లో పాసయిన విద్యార్థులు 50
ఫిజియల్ : 12006 15536 8180 15531 15525 15407 15405 15461 15457 2262 15453 15388 15440 7813 15413 15392 15539 15458 7731 15538 4810 8145 15557 15520 15545
సెప్టెంబరు : 5700 5696 5685 2968 3650 5699 2807 3605 5725 5719 5777 5766 5759 1867 1875 3683 3712 5846 5800 5837 5817 3887 5743 3747 2792.
లేబొరేటరి ★★ హాస్టలు
కె. యల్లమందయ్య మేనేజరు. యస్. వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్.

నాట్యమాడుతూ వంటచేసే రమాప్రభను ప్రేమించాలని వంటగదిచుట్టు తిరుగుతున్న నెరసు బాలకృష్ణ నల్లదయ్యం, సాంబిగత్తె, వేషాలువేసి శ్రీమపడితే కిల్లుమాను కొలి పున్న తన చెతిలో కొడిపిట్టను పెట్టింది రమ. తనచేతిలో వాలింది రమాప్రభగా మురిసిపోయి పిట్టను ముద్దాడిన సరికొత్త, వంటగది జంట హాస్యరస భరితవిచిత్రకథ
బాలాజీ ఫిలిమ్స్ వారి
నవరత్నాలు తన కోరికలు
నిర్మాత సి. యస్. రావు దర్శకత్వం యస్. రాజేశ్వరరావు

సచివాలయంవద్ద విద్యార్థుల పికెటింగ్

సదానంద్‌తో పాటు 19 మంది అరెస్టు

హైద్రాబాద్, జూన్ 23

హైద్రాబాద్ విద్యార్థి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆంధ్రవిద్యాలయ కాలేజీ విద్యార్థియూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. సదానంద్ నాయకత్వాన విద్యార్థి సత్యాగ్రహదళం ఈ రోజు సచివాలయంముందు సత్యాగ్రహం జరిపింది. ఈ దళంలోని 19 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

శాంతి, స్వాతంత్ర్యం, అట్టడుగువర్గం అనే పున్న జెండాను, నుత్తి, కొనవలి హస్తిన తెందాను చేబూని విద్యార్థి సత్యాగ్రహులు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి తెలంగాణా రక్షణలు జిందాబాద్, రాష్ట్రపతిపాలన విధించాలి, మూకు రాజకీయ పరిష్కారం కావాలి అని నినాదాలు చేస్తూ సచివాలయం ముందుకు నడిచారు.

ఈ దళంలో సూర్యనారాయణ (యునిఅన్ కాలేజీ విద్యార్థి యూనియన్ అధ్యక్షులు) [illegible] చంద్రశేఖరరెడ్డి (వి. వి. కాలేజీ విద్యార్థి యూనియన్ సహాయకార్యదర్శి) రామిరెడ్డి వి. సుదర్శనం, [illegible] (శ్రీ కుమార్‌రెడ్డి. (అధ్యక్షులు యూనిఅన్ బేగంపేట) శ్రీ మదన్‌మోహన్ [illegible] యస్. జనార్దన రెడ్డి. టి. [illegible] రెడ్డి. యస్. నరసింగరావు [illegible] యస్. మహేంద్ర ప్రేమకుమార్ [illegible] కర్మ. 11 సంవత్సరాల [illegible] ముద్దకు. తమ్మారెడ్డి [illegible] ఆసుపోకోరాడులు పున్నారు.

శ్రీ భరద్వాజ నాయకత్వాన 24 న సత్యాగ్రహం

హైద్రాబాద్, జూన్ 23

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన రాష్ట్ర సచివాలయంముందు తేదీ 24 వ తేదీ జరిగే సత్యాగ్రహానికి శ్రీ టి. [illegible] నాయకత్వం వహిస్తారు.

శ్రీ భరద్వాజ హైదరాబాద్ [illegible] యూనియన్ ఉపాధ్యక్షులు.

విదేశీమారకం బ్లాక్ మార్కెట్టు

యాత్రికులద్వారా లభించే ఆదాయంలో 40 శాతం మటుమాయ మవుతున్న స్థితి

న్యూఢిల్లీ జూన్ 22

విదేశీ యాత్రికులద్వారా సాలీనా భారతీయులు లభ్యమయ్యే దాదాపు రు. 25 కోట్ల విదేశీమారకంలో 40 శాతం మటుమాయ మౌతోంది.

ఇందులోని రు. 15.5 కోట్లు మాత్రమే బ్యాంకుబాతాలలో కనుపిస్తున్నది. మిగతా రు. 9 కోట్లకు పైగా ఎవరిచేతుల్లోకి పోతున్నదో అంటు పట్టడంలేదు.

దాదు మార్కెట్టులోకి వెళ్లుతున్న ఈ డబ్బు విషయాన్ని 1963 లు నుండిగానే సనిగట్టి కొన్ని నిలోవరకట్టాయి. దీనుకున్నప్పటికి ఈ డబ్బు బ్లాకుమార్కెట్టులోకి ప్రవహించకుండా కటుదిట్టం చేయలేకపోయారు.

ఈ డబ్బు దొంగ మారకాన్ని అరికట్టేందుకు విదేశ వ్యాపార నియంత్రణ కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పరిచి కొన్ని సిఫారసులు చేసింది. వానిని ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తుంది.

విదేశ యాత్రికులు తమ హోటలు బిల్లులను విదేశీ మారకంలోనే చెల్లించాలని అందుకు తగువిధంగా శాసనాన్ని తీసుకరావాలని ఈ కమిటీ సిఫారసు చేసింది. విదేశీ మారకాన్ని మార్చే లైసెన్సులు కొన్ని పెద్ద హోటళ్ళకు యివ్వాలని, అక్కడ విదేశీ కరెన్సీని మార్చుకునేందుకు 24 గంటలూ సౌకర్యం వుండాలని సిఫారసు చేయబడింది.

ఈ కమిటీ తన తుది నివేదికను యింకా ప్రభుత్వానికి అందజేయలేదు. విదేశీ మారకంలో చెల్లింపులు చేసే విదేశస్థులను అన్ని హోటళ్ళలోనూ, ఎగుమతి దిగుమతి వ్యాపార కేంద్రాలలో తగ్గింపు ధరల సౌకర్యం కల్పించాలని, యీ తగ్గింపు నష్టాన్ని రూపాయల రూపంలో ప్రభుత్వం హోటళ్ళకూ, తత్సంబంధమైన దుకాణాలకు చెల్లించాలని ఒక సూచన కమిటీ ముందుకు వచ్చింది.

సత్యాగ్రహం ఉధృతికి ప్రజాసమితి నిర్ణయం

హైదరాబాదు, జూన్ 22

ప్రత్యేక తెలంగాణా కొరకు ఈ వారం మొదటలో ప్రారంభమైన సామూహిక సత్యాగ్రహాన్ని వచ్చే మంగళవారం నుండి ఉధృతంచేయాలని తెలంగాణా ప్రజాసమితి నేడు నిర్ణయించింది.

తెలంగాణా ప్రాంతంలోని కొన్ని నిర్దిష్ట స్థలాలలో సత్యాగ్రహాన్ని రైల్వేస్టేషన్లకు, రైల్వే లైనులకు విస్తరింపజేయాలనేది నేటి కార్యక్రమంలో ముఖ్యాంశం.

మంగళవారం నుంచి జరిగే సత్యాగ్రహంలో 7 వేల మంది సమితి వాలంటీర్లు పాల్గొంటారని, రేపు రాజధానిలో జరిగే సత్యాగ్రహంలో మొదటిసారి వాలంటీర్లు పాల్గొంటారని ప్రజాసమితి అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశ్వరరావు విడుదలచేసిన ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

సత్యాగ్రహ ఉద్యమంలోకి మహిళలను యువతను సమీకరించే బాధ్యతను ప్రజాసమితి మహిళావిభాగ నాయకురాలు. మేయరు శ్రీమతి కుముద్‌నాయక్, విద్యార్థినాయకులు శ్రీ మల్లి కార్జున్‌కు అప్పగించారు.

తెలంగాణా ప్రాంతి తేయుల యూనియన్

యిటీవల తెలంగాణా ప్రాంతేయుల యూనియన్ ఒకటి యేర్పడి ఆ యూనియన్ ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి సంపూర్ణ భావాన్ని వ్యక్తంచేస్తూ నేడొక ప్రకటన చేసింది. సెహ్రూస్క్వేర్‌లో ఒక ప్రాంతేయుల దళం నినాదాలతో ధిక్కరించి సత్యాగ్రహం జరుపుతుందని ప్రకటించారు.

రాష్ట్ర సమైక్యతకై ఆంధ్ర మహాజన సభ తీర్మానం

విజయవాడ, జూన్ 22

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడాలని డిమాండ్‌చేస్తూ నేడిక్కడ శ్రీ గుమ్మడిదల సుబ్బారావు అధ్యక్షతన సమావేశమైన ఆంధ్ర మహాజన సభ కార్యవర్గం తీర్మానించింది. తెలంగాణా రక్షణలు లక్షలు విషయంలో జరిగిన జాప్యానికి విచారాన్ని వ్యక్తపరుస్తూ తెలంగాణాలో శాంతిభద్రతలు పరిరక్షించాలని కోరారు.

సాతూర్ ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థికి మార్క్సిస్టుల మద్దతు

మద్రాసు, జూలై 22

తమిళనాడు శాసనసభకు సాతూర్ నియోజకవర్గంనుండి జరిగే ఉప ఎన్నికలో దళిత కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ఆర్. కృష్ణస్వామిని మార్క్సిస్టులు బలపరుస్తున్నారు.

ఈ ఉపఎన్నిక జూలై 12న జరుగుతుంది. శ్రీ కృష్ణస్వామికిపోటీగా కాంగ్రెస్, జనసంఘ్ పార్టీలు తమతమ అభ్యర్థులను పోటీ పెట్టాయి.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికి ఓటు చేయవలసిందిగా తమిళనాడు మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. వెంకట్రామన్ ప్రజలను కోరారు.

హైదరాబాదుకు శ్రీ సంజీవరెడ్డి ఆగమనం

హైదరాబాదు, జూన్ 22

లోక్‌సభస్పీకర్ శ్రీ యస్. సంజీవరెడ్డి నేటిసాయంత్రం యిక్కడకు వచ్చారు.

ఆయన రెండు రోజుల పాటు హైదరాబాదులో ఉంటారు.

తెలంగాణా సమస్యపై చర్చలకి దిగవలసిందిగా ఆయన తిరస్కరించారు.

రాష్ట్రంలో అస్థిర పరిస్థితులకు, ప్రాణ నష్టాలకు దారి తీసిన అనేక ఘటనల పట్ల ఆయన తన ఆందోళనను, విచారాన్ని వ్యక్తం చేశారు.

రానున్న రాష్ట్రపతి ఎన్నిక సమస్యపై ఆయన నోరుమెదపలేదు. ఈవిషయంలో విలేకరులు వేసిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పలేదు.

శాసనసభ్యుల అధ్యక్షులు శ్రీ విశ్వనాథరెడ్డి, కొంతమంది మాజీమంత్రులతో సహా కాంగ్రెసు నాయకులు ఆయనను లేక్ వ్యూగెస్ట్‌హౌస్‌లో కలుసుకున్నారు.

శ్రీ సంజీవరెడ్డి అనంతపురం జిల్లాకూడ వెళ్ళనున్నారు.

బొంబాయి హైకోర్టులో గెజెటెడ్ ఆఫీసర్ల నిరసన సమ్మె

మిగతా సిబ్బంది తోడ్పాటు

బొంబాయి, జూన్ 23

1961-69 మధ్యకాలంలో ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులు పదవీ విరమణ సూచించిన వేతనాల స్కేళ్ళను అమలు జరపవలసిందిగా కోరుతూ బొంబాయి హైకోర్టుకు చెందిన గెజెటెడ్ ఆఫీసర్లు నేటి ఉదయం ఒకరోజు నిరసన సమ్మెను ప్రారంభించారు.

ఈ సిఫారసులు ప్రభుత్వానికి సమర్పించబడ్డాయనీ, అయితే, ప్రభుత్వం వాటినింత వరకు అమలు జరపలేదనీ గెజెటెడ్ ఆఫీసర్ల ప్రతినిధి ఒకరు చెప్పారు.

కోర్టు హాలులు, ఆఫీసు గదులు, జడ్జీల గదులు మూతపడ్డాయి. మిగిలిన గదులు తెరవివున్నాయి.

గెజెటెడ్ ఆఫీసర్ల సమ్మెకు సానుభూతి సూచకంగా నాన్‌గెజెటెడ్ ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగులుకూడా సమ్మె చేశారు. సమ్మె పూర్తిగా విజయవంతమైందనీ. 107 సంవత్సరాల బొంబాయి హైకోర్టు చరిత్రలో యిది అపూర్వ విషయమనీ ఒక ప్రతినిధి చెప్పారు.

కలకత్తా, ఒరిస్సా, పాట్నా, పంజాబ్, మైసూర్, కేరళ, గుజరాత్ హైకోర్టుల ఉద్యోగుల విషయంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు యీ సూచనలను ఎన్నడో అమలు పరచాయని కూడా ఆ ప్రతినిధి తెలిపారు.

పాకిస్తాన్‌లో పార్శ్వతిక ఎన్నికలకై డిమాండ్

ఢాకా, జూన్ 22

పాకిస్తాన్‌లో పార్శ్వతిక ఎన్నికలు జరపడంలో యింక ఎంతమాత్రం ఆలస్యం చేయరాదని పాక్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్‌కు తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహమాన్ విజ్ఞప్తి చేశారు.

గత మార్చి 25 న మార్షల్‌లా విధింపు అనంతరం ముజిబుర్ రహమాన్ ప్రకటన చేయడం యిదే ప్రథమం. పాకిస్తాన్‌కు మాతృరాజ్యాంగాన్ని రూపొందించవలసిందిగా ఆయన మరో సూచన చేశారు. తమ పార్టీ కార్యవర్గం నాలుగు గంటలు సమావేశం అయి నిర్ణయించింది. అయన ఈ విజ్ఞప్తి చేశారు.

అధికారాన్ని ప్రజలకు అప్పగించాలనీ, కొత్తగా ఎన్నుకోబడిన పెడరల్ పార్లమెంటు, ఎన్నికైన అటు నెల్లో సూచన రాజ్యాంగాన్ని తయారుచెయ్యాలనీ ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

ఇసక తుపానుచే ప్యాసెంజరు రైలు నిలిపివేత

జెహ్లూరు, జూన్ 23

గత శనివారం తీవ్రమైన ఇసక తుపాను వీయడంతో జోధ్‌పూర్ - బర్మర్ పాసెంజరు రైలు బిహార్ లైన్ స్టేషనువద్ద నిలిచిపోయినట్లు అధికార పూర్వక సమాచారంద్వారా తెలిసి వచ్చింది.

అయిదారుగురు ఎత్తు ఇసకలో రైలు మార్గం కప్పబడి పోయినట్లు ఆ సమాచారంలో తెలిపారు.

జోధ్‌పూర్ నుండి బయలుదేరిన ఆ ప్యాసెంజరు రైలును చాలా కష్టంమీద గత శనివారం బైదో స్టేషనుకు తీసుకువచ్చినట్లు తెలిపబడింది.

అక్కడ పేరుకున్న ఇసుకను తొలగించేందుకు సుమారు 1500 మంది కార్మికులను వినియోగించవలసి వచ్చింది.

అక్కడ చిక్కుకుపోయిన ప్రయాణీకులకు బికానీర్ రైల్వే స్టేషన్‌లో భోజనం ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకులను వారివారి ప్రాంతాలకు చేర్చేందుకు ట్రక్కులు ఉపయోగించబడ్డాయి.

ఇసకతుపాను ఫలితంగా ఆ ప్రాంతంలోని పోస్టల్ సర్వీసుసహా నిలిచిపోయింది.

తీవ్రవేగంతో నుడిగాలి వీస్తూ, పెద్ద యెత్తున యిసక రావడంతో ఆ ప్రాంతంలో ఉప్పులు కూడా నిలిచిపోయాయి.

రవత్సర్ రోడ్డువద్ద 4 ట్రక్కులు ఎదురు కదలకుండ నిలచిపోయాయి.

జూన్ 25న బీహార్ శాసనసభ సమావేశం

పాట్నా, జూన్ 22

బీహార్ శాసనసభను జూన్ 25వ తేదీన సమావేశ పరచటానికి స్పీకరు శ్రీ రాంనారాయణ్ మండల్ ఉత్తర్వు చేశారని నేడిక్కడ ఒక అధికార ప్రకటన విడుదలయింది.

చంద్రుని వయస్సు 1 లక్ష కోట్ల సంవత్సరాలా?

కేప్ కెన్నెడీ (ఫ్లారిడా), జూన్ 23

అపెరికన్ అంతరిక్షనౌక అపోలో-11లో ప్రయాణం చెయ్యనున్న నీల్ ఆర్మస్ట్రాంగ్, ఎడ్విన్ అల్డ్రిన్ (జూనియర్)లు జూలై 21న చంద్రోపరితలంపై దిగే నాటికే చంద్ర ధూళి దర్శనానికి అలవాటు పడి వుంటారని తెలుస్తోంది.

జూలై 16 నుండి వారు చంద్రధూళిని, చంద్రశిలలను పరిశీలించి నమూనాలు సేకరిస్తారు. వారు తమతో వెనక్కి తీసుకువచ్చే నమూనా శిలలూ, ధూళీ, చంద్రునికినంబంధించిన అనేక అద్భుత విషయాలను బయటపెట్టడమేకాక, విశ్వసృష్టికీ, భూమి ఏర్పడటానికీ సంబంధించిన రహస్యాలను బయట పెట్టడానికి కూడా తోడ్పడవచ్చు.

భూగోళం విషయంలో వాతావరణం, సముద్రాల తాకిడి ఫలితంగానూ పర్వతాల పెరుగుదల మూలంగాను ఉపరితలం రూపు రేఖల్లో 1 నుండి 5 కోట్ల సంవత్సరాల కాలంలో మార్పులు వస్తాయి.

అయితే, చంద్రుని విషయంలో అలా కాదు. చంద్రుని ఉపరితలాన్ని రూపుమాపే మహా సముద్రాలుగాని, వాతావరణంగాని అక్కడ లేవు. కాబట్టి చంద్రుని వయస్సు ఒక లక్ష కోట్ల సంవత్సరాలుండవచ్చు.

చంద్రధూళి అంతరిక్ష యాత్రికులకు సుదీర్ఘమైన శిక్షణ గరపబడింది. తరగతుల్లో వారికి 150 గంటలు, ప్రత్యక్ష రంగంలో 35 రోజుల శిక్షణ వారికి లభించింది. ఆ శిక్షణ క్రమంలో వారు అగ్ని పర్వతాలు వగైరాలను సన్నిహితంగా దర్శించారు.

అరిజోనా మొదలైన ప్రాంతాల్లో యితర ప్రాంత శిలలను జల్లెగా వాటిని వారాలో వెలువడే శ్రేణుల్లను అంతరిక్ష యాత్రికులు ఏరి తీసుకునగలిగారని చంద్రగ్రహ శాస్త్రజ్ఞుడు డాక్టర్ జాన్ డీటన్ అన్నాడు. దీన్ని బట్టి వారికి మనిశితమైన పరిశీలన శక్తి వున్నట్లు వ్యక్తమవుతోందని ఆయనచెప్పారు.

అంతరిక్ష యాత్రికులు తీసుకువచ్చే శ్రేణుల (అగ్ని పర్వతంనుండి వెలువడేగిన్నె ఆకారంలోవుండే పదార్థాలు)నుంచి, చంద్రుడి పైపొరన్న శ్రేణుల్లు అగ్నిపర్వతంనుండి వెలువడిన శిలలా, లేక ఉల్కల తాకిడివలన బయటపడినశిలలా అన్న విషయం తేలుతుంది.

రాజకీయ పార్టీలకు కంపెనీ విరాళాలపై నిషేధం

కంపెనీల (సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 22

రాజకీయ పార్టీలకు కంపెనీ విరాళాలను నిషేధించే 1969 కంపెనీల (సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

ఈ చట్టం ప్రకారం కంపెనీలు ఏ రాజకీయ పార్టీలకుగానీ, రాజకీయ అవసరాలకుగానీ, విరాళాలివ్వటం పూర్తిగా నిషిద్ధం.

ఈ చట్టాన్ని ఉల్లంఘించిన కంపెనీకి రు. 5,000 జరిమాన విధింపబడుతుంది. ఈ నేరానికిపాల్పడే ప్రతి అధికారికి జరిమానాతో సహా గరిష్టంగా మూడు సంవత్సరాల జైలు శిక్ష విధింపవచ్చు.

నక్సలైట్ లచే రు. 50 వేలు దోపిడీ

శ్రీకాకుళంజిల్లాలో

హైదరాబాద్, జూన్ 22

శ్రీకాకుళంజిల్లాలో నక్సలైట్లు ఒక గృహంలో రు. 50 వేలు లాటీచేసినట్లు ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన అధికారిక సమాచారం తెలుపుతున్నది.

సోంపేట తాలూకాలోని అక్కుపల్లి గ్రామంలో శ్రీ కె. అప్పన్న అనేవ్యక్తి గృహంపై శుక్రవారంనాటి అర్ధరాత్రి దాడి చేశారు.

తుపాకులు, కర్రలు చేబూనిన ఒక గుంపు ఇంగారం తదితర ఆస్తిని దోచుకెళ్ళారు. దాని విలువ రు. 50 వేలు అని చెప్పబడుతున్నది.

అదే గుంపు గుమడశ్రవలో ఒక మెడికల్ షాపుపై దాడి చేసినట్లు తెలియవచ్చింది.

ఉగ్రవాద నాయకుడు అభిధర్మతైలాసానికి సన్నిహితులైన గద్దెల రాములును గత బుధవారం నాడు విశ్రమపురంలో అరెస్టు చేసినట్లు చెప్పబడుతున్నది.

రమ్మంతిల్లాలోని పొలకలగూడెం గ్రామంలో 20 మంది నక్సలైట్లు కత్తులు, కర్రలతో వెంకయ్య అనే వ్యక్తి ఇంటిపై దాడి చేసినట్లు కొత్తగూడెం నుండి అందిన వార్త తెలుపుతున్నది. వారు వెంకయ్య భార్యను కుమారుని గాయపరచి సుమారు 2,500 విలువగల బంగారాన్ని, డబ్బును దోచుకెళ్ళారు.

సామరస్య పద్ధతులలో తెలంగాణా సమస్య పరిష్కారం

శ్రీ మురార్జీ సమక్షంలో శ్రీ చెన్నారెడ్డితో చర్చల అనంతరం ముఖ్యమంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 22

తెలంగాణా సమస్యకు ప్రస్తుతం జరుపుతున్న చర్చల ఫలితంగా సామరస్యపూర్వకమైన పరిష్కారమార్గం లభించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఉపప్రధాని సమక్షంలో శ్రీ చెన్నారెడ్డితో చర్చలు జరిపిన అనంతరం పత్రికలవారితో అన్నారు.

తెలంగాణా సమస్యకు పరిష్కారం కేంద్ర నాయకత్వం తీసుకునే నిర్దిష్టచర్యలపై ఆధారపడివుంటుందని శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

రేపు హైదరాబాదుకు చేరుకోవలసిన కార్యక్రమాన్ని తెలంగాణా నాయకులు రద్దు చేసుకున్నారు. ఢిల్లీలో వారు తెలంగాణా పార్లమెంటు సభ్యులతో చర్చలు జరుపుతున్నారు. రేపుమొత్తం రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని వారు ఏర్పాటు చేయబోతున్నారు.

ముఖ్యమంత్రి మాత్రం శ్రీ నిజలింగప్ప ప్రయాణించే విమానంలో రేపు హైదరాబాదు చేరుకుంటారు.

తెలంగాణా ప్రయోజనాల పేరిలో రూపొందించే పరిష్కార మార్గాలు దేశ ప్రయోజనాలను గాయపరిచేవిగా వుండరాదని డాక్టర్ చెన్నారెడ్డికి తెలంగాణా నాయకులకు చెప్పానని ఉప్పలపాటి అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గంలో మారిరిగానే ప్రత్యేక తెలంగాణా కోరికను మూత్రమే పొక్కిచెప్పానని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

తెలంగాణా ప్రజలను రెండవతరగతి పౌరులుగా చూడటం జరుగుతున్నదనే తమ వాదాన్ని అధిష్ఠానవర్గం అంగీకరించిందనీ, రాష్ట్రపతిపాలన తక్షణమే విరమించాలనే డిమాండును పురస్కరించానని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

ఉద్రేకపూర్వకావపూరిత వాతావరణంలో స్వేచ్ఛగా జరిగాయని శ్రీ నిజలింగప్ప వత్తిళ్ళకు తెలుపుతూ, పరిష్కారమార్గమేమిటో తెలిపేందుకు నిరాకరించారు. ఆందోళనకారులను సంతృప్తిపరచేందుకు ప్రధాని రేపు టోక్యోకు బయలుదేరేలోగా కొన్ని నిర్దిష్ట చర్యలకు తుదిరూపు యివ్వబడుతుందని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ కమిటి అధ్యక్షులు శ్రీ పొక్కారావు, శ్రీ కొండా లక్ష్మణ్, శ్రీ రామచంద్రారెడ్డి, డాక్టరు చెన్నారెడ్డి నేటి సాయంత్రం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పను కలుసుకున్నారు.

ఆందోళనను అంతం చేసేందుకు సత్వర చర్యలుతీసుకోవాలని శ్రీయుతులు జె. పొక్కారావు, రామచంద్రారెడ్డి కోరినట్లు తెలుస్తున్నది. రేపు వీరితో శ్రీ మురార్జీ చర్చలు జరుపుతారు.

బెంగుళూరుకు రేపు బయలుదేరే లోగా శ్రీ నిజలింగప్ప తెలంగాణా నాయకులతో మరోసారి చర్చిస్తాడు.

శ్రీ నిజలింగప్పను మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మరోసారి నేటి సాయంత్రం కలుసుకున్నారు. ఆయనతో ఎ. బి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య కూడా వున్నారు.

రాష్ట్రపతిపాలన కోరుకు దెబ్బనిచ్చినటువంటి "పెద్ద రాజీయమాన్ప" అధిష్ఠాన వర్గం చేస్తేనే ఆందోళన సమసిపోవచ్చునని ప్రస్తుతమున్న ముఖ్యమంత్రి కొనసాగింపు, పోలీసుల అమాయుత్యాలవల్ల ప్రత్యేకవాదం యింకా బలపడి పోతుందని కేంద్రాయకులతో శ్రీ చెన్నారెడ్డితో చెప్పినట్లు తెలుస్తుంది.

కేవలం నాయకత్వం మార్పువల్ల ప్రయోజనం లేదని, యిది పోలీసు కమిషనర్‌ను బదిలీ చేసినట్లుగానే వుంటుందనీ, రాష్ట్రపతి పాలనవల్ల సరియైన వాతావరణం ఏర్పడుతుందని శ్రీ చెన్నారెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణా సైయింకో చర్చలు జరపాలనే అభిప్రాయాన్ని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అంగీకరించినందుకు ఆయన హర్షాన్ని వెలబుచ్చారు. పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను ఉప్పలపాటి జరుగుతుందని శ్రీ నిజలింగప్ప అన్నారు.

రాష్ట్రపతిపాలనపై ఏకీభావం

ప్రత్యేకరాష్ట్ర సమస్యపై భిన్నాభిప్రాయాలు వున్నా తక్షణమే రాష్ట్రపతిపాలన విరమించాలనేవిషయాన్ని నలుగురు తెలంగాణా నాయకులు అంగీకరించారు.

కొత్త నాయకత్వం పరిస్థితిని అదుపులో పెట్టలేకపోవటంవల్ల రాష్ట్రపతి పాలన విధించాలని శ్రీ నిజలింగప్పను కలుసుకున్న వారు శ్రీ సంజీవయ్య చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రంపై శ్రీ చెన్నారెడ్డి జవాబు

ఇంకా మీరు ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌ను అంటిపెట్టుకొని వున్నారా అని శ్రీ చెన్నారెడ్డిని ప్రశ్నించగా "ఒక వాదాన్ని అంటిపెట్టుకోవడమన్న ప్రశ్నకాదు, సరియైనపద్ధతిగా ఏదోఒకటి జరుగనిదో చర్చల కొనసాగింపులో అర్థమేమిటి" అనిఅన్నారు.

శ్రీ చెన్నారెడ్డికి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఏమీ తెలుపలేదనీ ఆందోళనను విరమించుకోమని చెప్పలేదని శ్రీ మురార్జీ ఖత్రికలవారికిచెప్పారు "గత 12సంవత్సరాల నుండి పేరుకపోయిన యిబ్బందుల నుండి తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు కొంతకాలంపడుతుందని" ఆయన అన్నారు.

ప్రధానితో బ్రహ్మానందరెడ్డి

నేటి ఉదయం ప్రధానిని శ్రీ బ్రహ్మానంద రెడ్డికలుసుకున్నారు. ఏమైనా నిర్దిష్టచర్యలను పరిశీలించేముందు శాంతి భద్రతల పునరుద్ధరణ అవసరమని ఆమె నొక్కిచెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని కేంద్ర నాయకులెవరూ రాజీనామా చేయమని అడుగలేదని తెలియవచ్చింది.

సమస్యను ఏ పద్ధతిగా పరిష్కరించాలని తీసుకుంటాలు కాంగ్రెసు నాయకులతో చర్చించేందుకు ఉప్పలపాటినిగానీ, శ్రీ కామరాజునుగానీ ప్రతినిధిగా హైదరాబాదుకు పంపవచ్చునని తెలుస్తుంది.

నేడు ఉదయం శ్రీ నిజలింగప్పను కలుసుకున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి రెండవసారి నేటి రాత్రి మరోసారి కలుసుకున్నారు.

శ్రీ కామరాజుకూడా శ్రీ నిజలింగప్పతో చర్చించారు.

బ్రహ్మానందరెడ్డి రాజీనామాపై కేంద్ర వైఖరిలో మార్పు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిత్వంలో మార్పులేనిదే ప్రస్తుతం కేంద్రం తెలంగాణా కాంగ్రెస్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఫలవంతం కావనే అభిప్రాయానికి అధిష్ఠానవర్గం వచ్చినట్లు కానవస్తున్నది.

భలు- సమావేశాలు

నల్లగొండజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ అత్యవసర సమావేశం నల్లగొండలో జూన్ 27 ఆదివారం 8 గంటలకు జరుగుతుంది. జిల్లాలో సత్యాగ్రహ కార్యక్రమం నిర్ణయించబడుతుంది. ప్రదేశ్ కౌన్సిల్ కార్యదర్శివర్గసభ్యులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ సమావేశానికి హాజరవుతారు.

* * * *

కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ అత్యవసర సమావేశం విజయవాడలో జూన్ 27 న మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందనీ, దీనినే నోటీసుగా భావించి అందరు సభ్యులు హాజరుకావాలని జిల్లా కార్యదర్శి శ్రీ ఎస్ ఆర్. దాసరి ప్రకటించారు.

శ్రీ అవిరాలకు సన్మానం

విజయవాడ, జూన్ 22

కర్నాటక సంగీతంపై బహు గ్రంథాలను రచించిన గానకళా విశారద శ్రీ అవిరాల సత్యనారాయణమూర్తికి నిన్న విజయవాడ శ్రీ త్యాగరాజ సంగీత కళా సమితివారు సన్మానం చేశారు. అనంతరం ఆయన వయొలిన్‌పై సంగీత కచేరీ గావించారు.

రైస్‌మిల్లర్స్ హాలులో జరిగిన సభకు అధ్యక్షత వేశారు. పార్టీ అభివృద్ధి అధికారి శ్రీ రామారావు సభను ప్రారంభించారు.

ఢిల్లీలో స్టేట్ బ్యాంక్ పని కొనసాగింపు

న్యూఢిల్లీ, జూన్ 23

ఢిల్లీలో స్టేట్ బ్యాంక్ సూపర్‌వైజరీ సిబ్బంది సమ్మెచేసు విరమించింది. ఢిల్లీలోని 25 బ్రాంచీలు ఉత్తర ఇండియా హెడ్ క్వార్టర్ మామూలుగా పనిచేస్తున్నాయని స్టేట్‌బ్యాంకు కార్యదర్శి శ్రీ హెచ్. సి. మల్హోత్రా తెలియచేశారు.

సమ్మె చేస్తున్న ఎగ్జిక్యూటివ్ కాడర్ క్యాషియర్లు తిరిగి ఉద్యోగులకు హాజరైనట్లు నేటి మధ్యాహ్నం వర్తకులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలియజేశారు.

స్టేట్‌బ్యాంకు సూపర్‌వైజరీ సిబ్బంది శుక్రవారం నేటితో 13 వ రోజును చేరుకుంది.

కృష్ణా తూర్పు కాల్వలకు నీరు

విజయవాడ, జూన్ 2

కృష్ణా తూర్పు మండలంలో ఈనెల 14, 15 తేదీలలో దాదాపు 1 లక్ష 95 వేల ఎకరాలకు నీరు వదలటం జరిగిందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రకటించారు.

గుడివాడ సబ్ డివిజన్ రైవస్‌కాల్వ 14 న తెరిచారు. 11608 ఎకరాలకు నీరు వదిలారు.

కైకలూరు సబ్ డివిజన్‌లో పోలవరం, కాంబెల్, బంటుమిల్లి కాల్వలకు ఈ నెల 15 న తెరిచారు. వాటి ద్వారా వరుసగా 33223; 31285; 24281 ఎకరాలకు నీరు వదిలారు.

బందరు సబ్ డివిజన్‌లో రైవస్‌కాల్వ ఆదుకట్టు క్రింద 28732 ఎకరాలకు నీరు వదిలారు.

బందరు కాల్వను కూడా 14 న తెరిచారు. 6668 ఎకరాలకు నీరు అందిస్తున్నారు.

నిరాహార దీక్షలు

(1వ పేజీ తరువాయి)

పరిశెట్టి శ్రీకృష్ణమూర్తి (కనకవల్లి. గ్రామస్థులు) తన్నారు.

గుడివాడలో

గుడివాడ, జూన్ 23

ఈ రోజు ఉదయం గుడివాడలో పట్టణ కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ బత్తుల సాంబశివరావు, శ్రీ కొటూరి దేవదానం, శ్రీ నక్కా మోహన్‌రావులతో పాటు 5 వ దళం నిరాహారదీక్ష ప్రారంభించింది.

తొలుత కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు నిరాహార వ్రత శిబిరంవద్దకు చేరుకుంది. ఈ రోజు ఉదయంవరకు నిరాహారదీక్ష కొనసాగుతుంది. 4వ దళం దీక్షకు విరమించింది. పట్టణకమ్యూనిస్టు నాయకులు శ్రీ అజ్జూపాలీతాపయ్య ఈ సందర్భంలో ప్రసంగిస్తూ - రాష్ట్ర సమైక్యతను అడ్డుగాడిస్తున్న ప్రభుత్వం వెంటనే రాష్ట్రపతి పాలనను రద్దుచేయాలని, ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ప్రవర్తించాలని, రాష్ట్రపతిపాలన విధించాలని, శాంతి భద్రతలు నెలకొల్పాలని, ప్రాంతీయ కమిటీలు రిప్రజెంటేషన్లను ఆమోదించాలని, కార్మికులకు చెల్లించవలసిన కనీసవేతనం, మలేరియా అలవెన్సు వెంటనే చెల్లించాలని నినాదాలిచ్చారు. ప్రదర్శనలు అనంతరం సభలు జరిగాయి.

ప్రదర్శన తమనరి బహిరంగసభ జరిగింది.

రాజమండ్రిలో

రాజమండ్రిలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు యల్లా సూర్యారావు, ఓదూరి కన్నయ్య, నేం. 1 వేలాయుతోర్పు అధ్యక్షులు శ్రీ మోబుపల్లి శ్రీరామమూర్తి జల్లు యానయ్య నాయుడులు శ్రీ చల్లా కమలారావు నేడు 48 గంటల నిరాహారదీక్షను ప్రారంభించారు.

స్థానిక కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన నిరాహారదీక్ష జరుపుతున్న బందర దళ మిది నిర్మించబడిన శిబిరంలో దీక్ష విరమణ సందర్భంలో కార్యకర్తలు పెద్ద పెద్దన నినాదాలిచ్చారు. శ్రీ ఎస్. హనుమిరెడ్డి ఇత్తాయి రసాన్ని అందించారు.

ఆ మండలి ఎండపల్లం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దర్శి సోనకాంబాబు, అలూరా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ముంబాల నరసింహారావు 72 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

శ్రీశైలం ప్రాజెక్టులో కార్మిక ప్రదర్శన

ఎ. పి. టి. యు. సి. కిందపురందుకొని ఈనెల 18 వ తేదీన శ్రీశైలం ప్రాజెక్టులోని కాలనీలలో కార్మికుల ప్రదర్శనలు జరిగినవి.

ప్రాజెక్టుమీద పెండ్లవర్తాన్ని బర్తరఫ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకృత పర్యిల్లాలని, రాష్ట్రపతిపాలన విధించాలని, శాంతి భద్రతలు నెలకొల్పాలని. ప్రాజెక్టులో రిక్రియేషన్ మెంటును ఆపుచేయాలని, కార్మికులకు చెల్లి వలసిన కనుపుకత్యం, మలేరియా అలవెన్సు వెంటనే చెల్లించాలని నినాదాలిచ్చారు. ప్రదర్శనలు అనంతరం సభలు జరిగాయి.

ప్రదర్శన తమనరి బహిరంగసభ జరిగింది.

రాజమండ్రిలో

రాజమండ్రిలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు యల్లా సూర్యారావు, ఓదూరి కన్నయ్య, నేం. 1 వేలాయుతోర్పు అధ్యక్షులు శ్రీ మోబుపల్లి శ్రీరామమూర్తి జల్లు యానయ్య నాయుడులు శ్రీ చల్లా కమలారావు నేడు 48 గంటల

వీత్నాంగ్ విప్లవ ప్రభుత్వ పాలనలో కోటిమంది ప్రజలు

—ప్రావ్దా వెల్లడి

మాస్కో, జూన్ 22

దక్షిణ వియత్నాంలోని దక్షిణ వియత్నాం ప్రజాతంత్ర పాలనక్రింద వుండడంకానీ లేక క్రింద వుంటున్నారని నిన్న ప్రావ్దా వ్రాసింది.

వియత్నాం సమస్యను విశ్లేషించుతూ ప్రావ్దాలో వ్రాసిన వ్యాఖ్యానంలో ఈ విషయం తెలియచేయబడింది.

60 వేలమంది రెజర్లు, 3 వేలమంది అమెరికా సైనిక సలహాదారులు దరిని ప్రారంభించిన "శాంతి" కార్యక్రమం పట్టి బూటకమని తెలుపుతూ తాత్కాలిక ప్రభుత్వం ప్రాంతీయ, రాష్ట్రవ్యాపిత, జిల్లా పరిపాలనా కేంద్రాలను ఏర్పాటుచేసే స్థితిలోవుందని తెలిసింది.

దాడులు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ ఈ "శాంతి కార్యక్రమం" ప్రారంభించిన విషయం పాతకు లెగిసినదే.

ప్రజాపాలనిర్వహణగల సంస్థలనుండి ప్రజాతంత్ర యుతంగా ఎన్నిక చేయబడిన ప్రజా విప్లవ కమిటీలు ఏర్పాటు చేయబడినాయనీ, అని దక్షిణ వియత్నాంలోని వివిధ కేంద్రాలలో పనిచేస్తున్నాయని ఈ పత్రిక వ్రాసింది.

ఇకనుండి ప్రజాప్రభుత్వ ప్రభుత్వ కర్తవ్యం వ్యవసాయ సంస్కరణలు సాధించడం నిరక్షరాస్యతకు వ్యతిరేకంగా పోరాడడం అని తెలిపింది.

చైనా-రష్యా సరిహద్దు సంఘ సమావేశం

మాస్కో, జూన్ 22

సోవియట్ యూనియన్-చైనాదేశాలమధ్య సరిహద్దు సమస్యపై సౌహార్దాతా విషయమై బీజింగ్‌లో రహస్య చర్చలు ప్రారంభమయ్యాయని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

పోయిన మార్చిలో డామాన్‌స్కీదీవిలో జరిగిన రెండు తీవ్ర ఘర్షణలతర్వాత యిరు దేశాల మధ్య ముఖాముఖీ సంభాషణలు జరగటానికి యిదే ప్రథమమని ఆ ప్రకటన తెలిపింది.

4,500 మైళ్ల సరిహద్దును సంబంధించిన తగాదా పరిష్కారానికై సంప్రతింపులు కొనసాగించాలా అక్కర్లేదా అన్న విషయం యిరుదేశాలమధ్య యింకా వివాదాంశంగానే వుంది.

18వ శతాబ్దం క్రితం ఏర్పడిన ఈ చైనా-రష్యా సరిహద్దుసంఘం ఇంతకుముందు 1967 లో సమావేశమైంది. ఆ సమావేశం విఫలం కావడానికి రష్యాదే బాధ్యత అని చైనా అభిప్రాయపడింది

ఈ సంఘం పోయిన ఏడాది సమావేశం కావలసివున్నది. అయితే అది అలా సమావేశం కాలేదు.

బిరిష్ ఎన్నికల్లో పాలకపార్టీకి తిరిగి మెజారిటీ

డబ్లిన్ (ఐర్లండ్), జూన్ 21

ఐర్లండు పార్లమెంట్ డయల్ కు జరిగిన ఎన్నికల్లో ప్రధానమంత్రి జాక్‌లించ్ నాయకత్వంగల ఫియా ఫైల్ పార్టీకి నిన్న పూర్తి మెజారిటీ లభించింది.

మొత్తం 144 స్థానాల్లోనూ పాలకపార్టీకి 78, ఫైన్‌గేల్ పార్టీకి 48, లేబరు పార్టీకి 17, యితరులు 1 స్థానాలువచ్చాయి. మరో 5 స్థానాల ఫలితాలు తెలియవలసివుంది.

ఇంతకు ముందు ఫిన్నా ఫైల్‌కు 74, ఫైన్‌గేల్‌కు 46, లేబరుకు 18 సీట్లువున్నాయి

టోక్యోలో శకటాల ఎగుమతుల పెరుగుదల

బొంబాయి, జూన్ 20

జపాన్ ఇంజనీరింగ్ అండ్ కెమికల్ కంపెనీ (టెక్కో) ప్రస్తుతం సంవత్సరం కు. 9 కోట్ల విలువగల టెక్కో డీజిల్ శకటాలను ఎగుమతి చెయ్యగలదని ఆశించడమైనదంటోంది.

గత సంవత్సరం మూడు సంస్థలు రు. 3½ కోట్ల విలువగల శకటాలను మాత్రమే ఎగుమతి చేసింది.

దేశంలో ఏటా తయారవుతున్న 35 వేల శకటాలు, బస్సుల్లో మూడింట రెండువంతు లకు పైగా టెక్కోసంస్థ చేతనే తయారు చెయ్యబడుతున్నాయని టెక్కోసంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ యుల్లావ్‌కర్ పత్రికలవారితో నిన్న చెప్పాడు.

పశ్చిమ జర్మనీకి చెందిన రెస్టన్-బెంక్ కంపెనీతో ఒప్పందానికి చేసిన టెక్కో సంస్థ తాను అమ్మబడేసిన శకటాలపై తన గుర్తునేవేసుకోవడం ప్రమాదం గానీ దేశాన్ని చైనామయతచేసుకోవడం భారతదేశంలాంటి వర్ధమానదేశాల అవసరాలనుబట్టి భవిష్యత్తులో శకటాల సమూహాలను మార్చవచ్చు.

18 దేశాలకు ఎగుమతి చెయ్యడానికి జర్మన్ సంస్థ తన అభిప్రాయాన్ని తెలిపింది.

పశ్చిమ జర్మన్ సంస్థకు చెల్లించిన విదేశ మారకద్రవ్యానికిరెట్టింపు మొత్తాన్ని టెక్కో సంస్థ శకటాల ఎగుమతుల్లోద్వారా సంపాదించింది.

టెక్కో సంస్థ ప్రస్తుతం తన పూర్తి ఉత్పత్తి శక్తిని వినియోగించుకుని 1970 నాటికి 15 వేల శకటాలను తయారుచేస్తోంది. వచ్చే సంవత్సరంలో ఆ శకటాలను స్వంత వ్యాపార సంస్థతో విక్రయిస్తుంది. కంపెనీ దాదాపు స్వయం సమృద్ధిని సాధించింది.

అభివృద్ధి నిరోధక పార్టీల కూటమికై స్వతంత్రపార్టీ తహతహ

మద్రాసు, జూన్ 22

కాంగ్రెసు, కమ్యూనిస్టులు, డి.యం.కె. దేశాన్ని రక్షించాలంటే, జనసంఘం, స్వతంత్ర పార్టీ, భారతీయ క్రాంతిదళ్ పార్టీలు ఏకీకరించి కూటమిచేయవలసి వుందని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీయుతులు సి. సి. దేశాయి, సి.మోహన్ నేడు ఇక్కడ ప్రారంభమైన స్వతంత్రపార్టీ జాతీయ కార్యవర్గం సమావేశంలో పేర్కొన్నారు.

